క్లుప్తంగా

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



ఉండవెల్లి: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దామోదర్‌రెడ్డి, అర్చకుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఉండవెల్లి: మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో వివిధ సబ్జెక్టులను బోధించేందుకుగానూ అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పద్మలత బుధవారం ప్రకటనలో తెలిపారు. సోషల్, ఎకనామిక్స్, హిస్టరీ సబ్జెక్టులు బోధించాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు 7995057916 నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

దర్గాకు విరాళం

అయిజ: కర్నూలు జిల్లా పెద్దకొత్తిలిలో దస్తగిరి సాహెబ్ దర్గా పునర్నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకుడు సంకాపురం రాముడు బుధవారం రూ.25వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్గా పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దకొత్తిలి గ్రామస్తులు పాల్గొన్నారు.

28న గద్దర్ సంస్మరణసభ



గద్వాల అర్బన్: జిల్లా కేంద్రంలోని బాలభవన్‌లో ఈనెల 28న ప్రజాయుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు వివిధ సంఘాల నాయకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం టీఎన్‌జీవో భవనంలో కరపత్రాలను విడుదల చేశారు. గద్దర్ సంస్మరణ సభకు ప్రజా, ఉపాధ్యాయ, ఉద్యోగ, రైతు సంఘాలు, రాజకీయ నాయకులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వాల్మీకి, అలూరు ప్రకాష్‌గౌడ్, మధుసూదన్‌బాబు, వీవీ నర్సింహ, హుస్సేన్, రాజు, గోపాల్, నాగన్న పాల్గొన్నారు.

పరామర్శ

గట్టు: మండల కేంద్రానికి చెందిన కడియాల నర్సమ్మ బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్‌పర్సన్ సరిత మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించి, ఆమె మృతిపై ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ వెంట సర్పంచ్ ధనలక్ష్మి, ఎంపీటీసీ కృష్ణ, కోఆప్షన్ సభ్యుడు సత్యనారాయణ, మారెప్ప, ఇమ్మానేయల్ ఉన్నారు.

విద్యార్థినికి అభినందన



గద్వాల న్యూటౌన్: స్థానిక ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాల బీకాం ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విజయలక్ష్మి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభకనబర్చి సిల్వర్ మెడల్ సాధించింది. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపతినాయుడు, కామర్స్ విభాగాధిపతి నర్సింహులు, పీడీ హరిబాబు విద్యార్థిని విజయలక్ష్మిని అభినందించారు.

డివైడర్‌ను ఢీకొన్న కారు

ఎర్రవల్లిచౌరస్తా: కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటన ఇటిక్యాల మండలం కొండేరు స్టేజీ వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న కారు కొండేరు స్టేజీ సమీపంలోకి రాగానే ముందు టైరు పేలింది. దీంతో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి.

సెల్‌ఫోన్లు రికవరీ



అయిజ: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను పోలీసులు రికవరీ చేసి బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్‌కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి 18 సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. సెల్‌ఫోన్ పోతే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ భాస్కర్‌రాజు, కానిస్టేబుల్స్ ఆకాష్, హర్షవర్ధన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సెల్యూట్.. ఇస్రో

- చంద్రయాన్–3 విజయవంతంపై హర్షం
- బాణాసంచా కాల్చి సంబరాలు
- ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు



గద్వాల ప్రగతి స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

గద్వాల: చంద్రయాన్–3 విజయవంతం కావడంపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. జిల్లావ్యాప్తంగా బుధవారం బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. చంద్రయాన్–3 విజయవంతంలో కీలక పాత్ర పోషించిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు వెల్లువెత్తాయి. జిల్లా కేంద్రంలోని ప్రగతి విద్యానికేతన్ విద్యార్థులు పాఠశాల ఆవరణలో వినూత్న పద్ధతిలో ఇస్రోకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎర్రవల్లిచౌరస్తా: స్థానిక సరస్వతి పాఠశాలలో సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు చంద్రయాన్–3 ఆకృతిలో కూర్చొని జయహో ఇస్రో.. జయహో భారత్ అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

గట్టు: చంద్రయాన్–3 ల్యాండింగ్‌ను కేజీబీవీ, గురుకుల పాఠశాలల విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. చంద్రయాన్–3 ల్యాండింగ్ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు పాఠశాలల్లో ఏర్పాట్లు చేశారు.

శాంతినగర్: చంద్రయాన్–3 విజయవంతం కావడానికి కృషి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు మండల ప్రజలు అభినందనలు తెలిపారు. శాంతినగర్ సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు చంద్రయాన్–3 ఆకృతిలో కూర్చుని సంతోషం వ్యక్తం చేశారు. కరస్పాండెంట్ మమత, హెచ్ఎం రవి, నవీన్, గోవిందు, వాత్సల్య, మాధవి పాల్గొన్నారు.

అయిజ: చంద్రయాన్–3 ప్రయోగాన్ని పట్టణ ప్రజలు ఆసక్తిగా తిలకించారు. విక్రమ్ ల్యాండర్ చంద్ర మండలంపై దిగే సన్నివేశాన్ని తిలకించేందుకుగానూ పట్టణంలోని పాతబస్టాండ్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ప్రత్యేకంగా టీవీ ఏర్పాట్లు చేశారు.

ఉండవెల్లి: మండలవ్యాప్తంగా సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు చంద్రయాన్–3పై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.



గట్టు కేజీబీవీలో..



ఉండవెల్లిలో సంబరాలు నిర్వహిస్తున్న యువత



ఎర్రవల్లి చౌరస్తాలో..

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



అలంపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే అబ్రహం

అలంపూర్: రాబోవు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని ఎమ్మెల్యే వీఎం అబ్రహం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా అబ్రహంను ప్రకటించిన సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి మిఠాయిలు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యేతోపాటు ఆయన కుమారుడు అజయ్‌ను గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ తరఫున మరోసారి అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. కలిసికట్టుగా పని చేస్తే ఎన్నికల్లో భారీ మెజార్టీ రావడం ఖాయమన్నారు. అలంపూర్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగరవేసి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. మద్దతు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

మానవపాడు: రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. మండలంలోని జూరాల లింక్ కెనాల్ నుంచి ఆర్డీఎస్‌కు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీఎస్‌తో మానవపాడు, ఉండవెల్లి, అలంపూర్ మండలాల్లో 38వేల ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. వర్షాభావ పరిస్థితులతో రైతులు ఇబ్బందులు పడొద్దని సీఎం కేసీఆర్ ఆదేశాల మేరక ఆర్డీఎస్‌కు సాగునీటిని విడుదల చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఎస్ డీఈలు శ్రీనివాసన్, శ్రీకాంత్, ఏఈలు రాజు, బాలాజీ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు రషీద్, లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకట్రాములు, వెంకటేశ్వర్లు, నరేందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, నారాయణ, అనంతేశ్వర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, జెడ్పీటీసీ రాజు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి



గద్వాల: సెకండ్ ఏఎన్ఎంల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏఎన్ఎంలు చేపట్టిన దీక్షకు బుధవారం సంఘీభావం తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ డీకే అరుణకు ఏఎన్ఎంలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, కబీర్‌దాస్ నర్సింహ, ఆనంద్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ కార్మికుల వినతి

గద్వాల అర్బన్: విద్యుత్‌శాఖలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ మీటర్ రీడర్స్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో డీకే అరుణకు వినతిపత్రం అందజేశారు. 20ఏళ్లుగా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నా యాజమాన్యం తమను గుర్తించలేదని తెలిపారు.

కేంద్ర పథకాలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణ్

కేటీదొడ్డి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ అరుణ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మండల అధ్యక్షుడు మహానందిరెడ్డి ఆధ్వర్యంలో విధానసభ ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్నిగ్ధారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నందిన్నె ప్రకాష్‌రావు, శ్రీపాదరెడ్డి, తిమ్మారెడ్డి, శ్రీను, కర్రెన్న తదితరులు పాల్గొన్నారు.

కుష్టురహిత సమాజం నిర్మిద్దాం



ధరూరు: కుష్టురహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా వైద్యసిబ్బంది ఇంటింటి సర్వే చేస్తున్నట్లు సూపర్‌వైజర్ హీర్యానాయక్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ప్రవంతి ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి 54 బృందాలతో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుష్టు లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

అన్ని గ్రామాల్లో మొక్కలు నాటాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ కృష్ణయ్య

మల్దకల్: స్వాతంత్య్ర వజ్రోత్సవాలను పురస్కరించుకుని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటాలని ఎంపీడీఓ కృష్ణయ్య కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఈనెల 26న నిర్వహించనున్న కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సమావేశంలో ఎంపీఓ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఏపీఏ స్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

5,943 పశువులకు టీకాలు

శాంతినగర్: వడ్డేపల్లి మండలంలో 5,943 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు వెటర్నరీ డాక్టర్ పుష్పలత తెలిపారు. పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో బుధవారం పైపాడు, జక్కిరెడ్డిపల్లిలో పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 1 నుంచి ప్రారంభమైన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ముగిసిందని తెలిపారు. మొత్తం 961మంది రైతులకు చెందిన 2,124 ఎద్దులు, ఆవులు, 3,819 గేదెలకు టీకాలు వేసినట్లు పేర్కొన్నారు.

క్యాతూర్ పీహెచ్‌సీ తనిఖీ

అలంపూర్ రూరల్: మండలంలోని క్యాతూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం నేషనల్ క్వాలిటీ అసురెన్స్ స్టాండర్డ్స్ అసెస్మెంట్ అధికారుల బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ సెల్వకుమార్, అనూజ్‌శర్మ పీహెచ్‌సీలో అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. పలు రికార్డులను పరిశీలించారు. డాక్టర్ ప్రసూనరాణి, రాజ్‌కుమార్, మల్లికార్జున్ నర్సింహులు, శ్యాంసుందర్ పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జాతీయ బృందం

ఉపాధ్యాయులను నియమించాలి



గద్వాల అర్బన్: జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ బుధవారం ఇన్‌చార్జ్ హెచ్ఎంలు కోర్సు డైరెక్టర్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఇన్‌చార్జ్ స్థానంలో సబ్జెక్టుల బోధనకు ఉపాధ్యాయులను నియమిస్తే ఉన్నతి కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు వీలుంటుందని తెలిపారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్లు బస్వరాజ్, జహీరుద్దీన్, విష్ణు, గోపీనాథ్, రాజానందం పాల్గొన్నారు.

దివ్యాంగులకు భరోసా



అమరచింత: దివ్యాంగులకు పింఛన్ వెయ్యి రూపాయలు పెంచి సర్కార్ భరోసా ఇచ్చిందని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ అన్నారు. దివ్యాంగులకు నెలకు రూ.4,016 అందుకోనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిట్టెం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నరసింహులుగౌడ్, బాలరాజ్, నాగభూషణంగౌడ్ పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం

ఆత్మకూర్: మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, సీడీపీఓ భారతిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పదో వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం నిర్వహించి పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తబుస్సు మోసీన్, మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’లో ఎమ్మెల్యే, మంత్రుల జోక్యం తగదు



వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

ఎర్రవల్లిచౌరస్తా: గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపికలో మంత్రులు, ఎమ్మెల్యేల జోక్యం తగదని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ ఎంజీ కృష్ణ అన్నారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీఓ రాఘవకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకానికి లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను కలెక్టర్లకు అప్పగిస్తేనే పేదలకు లబ్ధి చేకూరుతోందన్నారు. దరఖాస్తులు తీసుకునే అధికారం కలెక్టర్లకు ఉన్నప్పుడు.. ఇండ్లు మంజూరు చేసే అధికారం మంత్రులకు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఇల్లు నిర్మించుకునే పేదలకు రూ.3లక్షలు ఏ మాత్రం సరిపోవని, ఒక్కో ఇంటికి రూ.10లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇటుక, సిమెంట్, ఐరన్ ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో మణికుమార్, తిరుపాల్, ముణి, సవరన్న, బీసన్న, విజయ్, చాంద్‌బాషా, నవీన్, చిన్న బీసన్న పాల్గొన్నారు.

మానవపాడు: గృహలక్ష్మి పథకం అర్హులందరికీ మంజూరు చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు సంపత్‌కుమార్ కోరారు. ఈ మేరకు ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు.

శాంతినగర్: పేదలందరికీ గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. రవిచందర్, కన్వీనర్ జలేంధర్, నర్సన్న, రాజు, ప్రవీణ్, రమేష్, ఈదన్న, యువరాజు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



శాంతినగర్ పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు



అయిజ పోలీస్‌స్టేషన్‌లో..

అయిజ: ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాల ముట్టడి చేపట్టిన బీజేపీ నాయకులను బుధవారం పోలీసులు ముందస్తుగా ఆ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి జలగరి అశోక్, శేఖర్, నరసింహయ్యశెట్టి, నాగరాజు, అంజి, పరుశరాం ఉన్నారు.

శాంతినగర్: మండల బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాజగోపాల్ అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని పరిపాలన సాగించడం సిగ్గుచేటన్నారు. మధుసూదన్‌గౌడ్, నర్సింహులు, రాజుగౌడ్, జగన్, బీకే శ్రీను, రామకృష్ణనాయుడు, వెంకటేష్, మోహన్, రాఘవేంద్ర, రంగస్వామి, రాముడు ఉన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండల బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు జగదీష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శంకర్‌రెడ్డి, సంపత్, రాజేష్ ఉన్నారు.

ఉండవెల్లి: ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేపట్టిన బీజేపీ నాయకులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటేష్, బీజేవైఎం అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ తదితరులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ధరూరు: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో కిష్టన్న, శేఖర్‌రెడ్డి, రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వేమారెడ్డి, రామన్న, రాజు ఉన్నారు.

కేటీదొడ్డి: మండల కేంద్రంలో బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు మహానందిరెడ్డి, శ్రీపాదారెడ్డి, ఎర్ర భీంరెడ్డి, కర్రెప్ప, శ్రీను, తిర్మల్, జంగిలప్ప ఉన్నారు.

మానవపాడు: మండలంలో ఏడుగురు బీజేపీ నాయకులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రాము తెలిపారు. అరెస్టయిన వారిలో మురళీకృష్ణ, విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు



దరఖాస్తు అందజేస్తున్న నారాయణరెడ్డి

గట్టు: గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం సీనియర్ నాయకుడు, వాల్మీకి సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బల్గెర నారాయణరెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం తన అనుచరులతో కలిసి హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహబూబ్‌పాషా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ గౌస్, రాజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

గద్వాల రూరల్: కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వాలని కోరుతూ సీనియర్ నాయకులు వీరబాబు, రాజీవ్‌రెడ్డి గాంధీభవన్‌లో దరఖాస్తు అందజేశారు. తమకు అన్నివర్గాల మద్దతు ఉందని, టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. డీసీసీబీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, వెంకటేష్, ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

టికెట్లపై ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంపై ఏది?



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్

గద్వాల అర్బన్: సీఎం కేసీఆర్‌కు పార్టీ టికెట్ల కేటాయింపుపై ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంలో లేకుండాపోయిందని ఏబీవీపీ సంయుక్త కార్యదర్శి సతీష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తోందన్నారు. నాలుగేళ్లుగా పెండింగ్‌లో రూ.5,300 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని, 6,300 పాఠశాలలు ఒక టీచర్‌తో కొనసాగుతున్నాయని తెలిపారు. 15వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాల్సి ఉండగా, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికీ యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందలేదని తెలిపారు. అనుమతి లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న ఇంజినీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సురేష్, గణేష్, అశోక్, నరేష్, వంశీ, వెంకటేష్, మురళి ఉన్నారు.

పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వద్దు



రోడ్డుపై పారుతున్న మురుగును పరిశీలిస్తున్న ఎంపీడీఓ చెన్నయ్య

గట్టు: పారిశుద్ధ్య పనులపై ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీడీఓ చెన్నయ్య అన్నారు. మండల కేంద్రంలోని నేతాజీ చౌక్ నుంచి వాకిలిగేరి వైపు ఉన్న డ్రెయినేజీని బుధవారం సర్పంచ్ ధనలక్ష్మి, ఎంపీఓ మహేష్‌తో కలిసి పరిశీలించారు. డ్రెయినేజీలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగు రోడ్డుపై పారుతోందని కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శి జగన్నాథరావుకు సూచించారు. మురుగు రోడ్డుపై పారకుండా వెంటనే ఓపెన్ డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని తెలిపారు.

కూలి రేట్లు పెంచాలి

పెబ్బేరు రూరల్: వ్యవసాయ కూలీలకు 1948 చట్టాన్ని సవరించి పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు కోరారు. ఆయన వనపర్తి జిల్లా కేంద్రంలోని లేబరు ఆఫీసర్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. వ్యవసాయ కూలి రేట్లు పెంచిన జీవోను కరపత్రాలు వేసి విరివిరిగా పంపిణీ చేసి టాంటాం వేసి ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో కేశవులు పాల్గొన్నారు.